‘పది’లో ప్రభుత్వ విద్యార్థుల సత్తా

కోరుట్ల/కోరుట్ల రూరల్: బుధవారం విడుదలైన పదోతరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. పట్టణంతోపాటు మండలంలోని 18 వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 95.2శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో నరేశం తెలిపారు. అయిలాపూర్, యూసుఫ్‌నగర్, నాగులపేట, యెఖీన్‌పూర్, సోషల్ వెల్ఫేర్ బాయ్స్ పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. కల్లూర్ మోడల్ స్కూల్ విద్యార్థిని టి.దీపిక 555 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలవగా.. మోహన్‌రావుపేట ఉన్నత పాఠశాల విద్యార్థి సాయి తీప్ 552 ద్వితీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు.

బుగ్గారం: మండలంలో మొత్తం 126 మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. అందరూ పాసయ్యారు. యశ్వంతరావుపేట జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన జె.చరణి 540 మార్కులతో మండల టాపర్‌గా నిలవగా.. వెల్గొండ జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన డి.సౌజన్య ద్వితీయ స్థానం సాధించింది.

సారంగాపూర్: బీర్‌పూర్ మండలంలో 183 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బీర్‌పూర్ ఉన్నత పాఠశాలకు చెందిన కదారి అమూల్య 580 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో జగిత్యాల జిల్లా టాపర్‌గా నిలిచింది. బీర్‌పూర్ ఉన్నత పాఠశాలలో 71 మంది ఉత్తీర్ణులయ్యారు. జెడ్పీహెచ్ఎస్ నర్సింహులపల్లెలో జంగిలి వైష్ణవి(555) స్కూల్ టాపర్‌గా నిలిచింది. జెడ్పీహెచ్ఎస్ తుంగూర్‌లో 32 మంది విద్యార్థులు, జెడ్పీహెచ్ఎస్ కొల్వాయిలో 36 మంది ఉత్తీర్ణత సాధించారు.


కదారి అమూల్య


జి.వైష్ణవి

సారంగాపూర్ మండలంలో మొత్తం 215 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 214 మంది ఉత్తీర్ణులయ్యారు. సారంగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 33 మంది ఉత్తీర్ణులయ్యారు. అర్పపల్లి 17, రేచపల్లి 50, రంగపేట జెడ్పీహెచ్ఎస్‌లో 19, కోనాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో 53 మంది ఉత్తీర్ణులయ్యారు. సారంగాపూర్ కస్తూర్బా బాలికల విద్యాలయంలో 42 మంది ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీలో జి.వైష్ణవి 564 మార్కులతో టాపర్‌గా, సాహితి 563 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు.
జెడ్పీహెచ్ఎస్ కోనాపూర్ ఇ.లహరి 561, జెడ్పీహెచ్ఎస్ రేచపల్లి ఇ.శ్రీజ 552, జీహెచ్ఎస్ సారంగాపూర్ ఎ.రాజవర్ధన్ 532, జెడ్పీహెచ్ఎస్ అర్పపల్లి ఎం.స్నేహ 543, జెడ్పీహెచ్ఎస్ రంగపేటలో బి.రుశిక 517 మార్కులతో పాఠశాల టాపర్లుగా నిలిచారు.

మల్యాల: మండలం 99.29శాతం ఉత్తీర్ణత సాధించింది. 560 మంది ఉత్తీర్ణత సాధించారు. నూకపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని శివప్రియ 579 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. కస్తూర్బా పాఠశాల విద్యార్థిని పి.అలేఖ్య 573 మార్కులతో రెండో స్థానంలో, తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ఎ.ఆరాధన, కె.మేఘన 572 సాధించి మూడో స్థానంలో నిలిచారు.
మండలంలో 11 జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలతోపాటు కస్తూర్బా పాఠశాల, మోడల్ స్కూల్, తాటిపల్లి బాలికల పాఠశాలలుండగా.. 10 పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి. మల్యాల జిల్లాపరిషత్(బాలుర) ఉన్నత పాఠశాల, మల్యాల జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, రాంపూర్, ఒబులపూర్, ముత్యంపేట, తక్కళ్లపల్లి, బల్వంతాపూర్, తాటిపల్లి గురుకుల పాఠశాలల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. నూకపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు 75 మంది ఉత్తీర్ణులయ్యారు. సీహెచ్ నిక్షిత 560 సాధించింది.


శివప్రియ


పి.అలేఖ్య


మేఘన


ధనుంజయ్


వైష్ణవి


ఎనగందుల వర్షిణి


సట్ల అక్షిత


జాసియా బేగం

గొల్లపల్లి: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 452 మంది ఉత్తీర్ణత సాధించారు. గొల్లపల్లి మోడల్ స్కూల్, జ్యోతిబాపూలే వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. కేజీబీవీ 98 శాతం ఉత్తీర్ణత సాధించింది. ఎలగందుల వర్షిణి 586, సట్ల అక్షిత 566, జాసియ బేగం 560, అనిషిక్ 555, సైన్ల శ్రేష్ట 553 మార్కులు సాధించారు. మల్లన్నపేట పాఠశాల విద్యార్థి ధనుంజయ్ 550 సాధించగా, మల్లన్నపేట జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి వైష్ణవి 544 సాధించింది.

పెగడపల్లి: మండలంలో 99.48 శాతం మంది ఉతీర్ణులయ్యారు. 6 జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు, ఆదర్శ మోడల్ స్కూల్, కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలున్నాయి. 194 మంది ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి సులోచన తెలిపారు. ఏడు పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించి ఆదర్శంగా నిలిచాయి. సుద్దపల్లి పాఠశాలకు చెందిన కెల్లేటి శివాని 537 మార్కులు సాధించి మండల టాపర్‌గా, మోడల్ స్కూల్ నుంచి మ్యాన నవ్య 536 సాధించి రెండో స్థానంలో నిలిచారు. మోడల్ స్కూల్‌కు చెందిన ఐలవేని హారిక, సుద్దపల్లి పాఠశాల నుంచి సింగసాని హాసిని 534 సాధించి మూడో స్థానంలో నిలిచారు. కేజీబీవీ నుంచి అఖిర భాగ్యవి 533 సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచింది.


శివాని


నవ్య

కథలాపూర్: మండలంలో 98.90 శాతం మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈవో లోకిని శ్రీనివాస్ తెలిపారు. దుంపేట గ్రామానికి చెందిన తీగల మౌనిక 573 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది.


తీగల మౌనిక

ఇబ్రహీంపట్నం: మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థి ఎ.అమూల్య 561 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ద్వితీయ స్థానంలో మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థి ఎ.వర్షిణి 549 మార్కులు సాధించింది.
మండలంలో 9 పాఠశాలలుండగా.. 7 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో బందారి మధు తెలిపారు. ఎర్దండి, గోధూర్, వర్షకొండ, వేములకుర్తి, కోజన్ కొత్తూర్, మోడల్ స్కూల్, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.


అమూల్య


ఎ.వర్షిణి

మెట్‌పల్లి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. 16 పాఠశాలలుండగా.. 8 పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. జగ్గాసాగర్ జిల్లాపరిషత్ హైస్కూల్‌కు చెందిన బండ్ల రోహిణి 552 మార్కులు సాధించింది. మహాత్మా జ్యోతి బాపూలే బాలుర గురుకుల పాఠశాలకు చెందిన గంట నిఖిల్, చింతల అన్విరామ్ 570 మార్కులు, బాలికల గురుకుల పాఠశాలకు చెందిన మాలావత్ నిరోష 567, రాచర్ల రక్షిత 561 మార్కులు సాధించారు.


నిరోష


రక్షిత

మల్లాపూర్ మండలంలో..

మల్లాపూర్: మండలంలో 99.29 శాతంతో 423 మందికి గాను 420 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈవో దామోదర్‌రెడ్డి తెలిపారు. 410 మంది ఉత్తీర్ణులు కాగా.. 11 జెడ్పీ హైస్కూళ్లల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మల్లాపూర్, ముత్యంపేట జెడ్పీ హైస్కూళ్లతోపాటు మోడల్ స్కూల్ నుంచి ఒక్కో విద్యార్థి ఫెయిల్ అయ్యారు. మోడల్ స్కూల్ విద్యార్థినులు కోట కీర్తన 564, దువ్వ మధురిమ 564 సాధించి మండల టాపర్లుగా నిలిచారు. వీవీరావుపేట జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని సంజన 560 పొంది ద్వితీయ స్థానంలో నిలిచింది.


కోట కీర్తన
దువ్వ మధురిమ
సంజన

ప్రణాళికాబద్ధంగా చదివారు

విద్యాసంవత్సరం ఆరంభం నుంచే పాఠశాలలో ఉపాధ్యాయులు క్రమశిక్షణ, నైతిక విలువలతో అందించిన ఉత్తమ మార్గదర్శకత్వంతోపాటు విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవడంతో 100 శాతం ఉత్తీర్ణతను సాధించాం. విద్యార్థినులు కీర్తన, మధురిమ 564 మార్కులు సాధించి టాపర్లుగా నిలవడం అభినందనీయం.

– భూమేశ్, ప్రిన్సిపాల్, మోడల్ స్కూల్, మల్లాపూర్



సమష్టి కృషితోనే..

గ్రామస్తుల సహకారం, ఉపాధ్యాయుల కృషితోనే ప్రైవేటు పాఠశాలలకు దీటుగా 11 ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు టాపర్లుగా నిలిచారు. మండలవ్యాప్తంగా 423 మందికి గాను 420 మంది ఉత్తీర్ణులయ్యారు.

– దామోదర్‌రెడ్డి, ఎంఈవో, మల్లాపూర్



జగిత్యాలరూరల్: కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు 95 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సరితదేవి తెలిపారు. మొత్తం 16 పాఠశాలలకు గాను 14 పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మోడల్ స్కూల్‌కు చెందిన అశ్రితవర్మ 577 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు. తునికి అక్షిత 575, తక్కళ్ల దీపిక 574, బొక్కల హర్షిణి 571, మారుశెట్టి కృషిక 570 మార్కులు సాధించగా.. 24 మంది 550కి పైగా సాధించినట్లు తెలిపారు. పొరండ్ల జిల్లాపరిషత్ పాఠశాలకు చెందిన అంకిత 557 సాధించింది. అఖిల 557 సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు.


అశ్రితవర్మ


అఖిల

వెల్గటూర్: గురుకుల, మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. గురుకుల పాఠశాల విద్యార్థి గడ్డం భానుప్రసాద్ 549 మార్కులతో మండలంలోనే టాపర్‌గా నిలిచాడు. దాసరి క్రిష్ 543, మోడల్ స్కూల్ నుంచి కల్లెడ అజిత 543, సీహెచ్ అమూల్య 541 మార్కులతో సత్తా చాటారు.


భానుప్రసాద్
దాసరి క్రిష్
కల్లెడ అజిత
సీహెచ్ అమూల్య

రాయికల్: ఇటిక్యాల మోడల్ స్కూల్స్, కస్తూర్బాగాంధీ పాఠశాల, సింగరావుపేట మహాత్మా జ్యోతిబాపూలే గురుకులం, మైతాపూర్, ఆలూరు, మూటపెల్లి, ఇటిక్యాల, కొత్తపేట, రామాజీపేట, తాట్లవాయి, రాయికల్ ఉర్దూ మీడియం వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఇటిక్యాల మోడల్ స్కూల్‌కు చెందిన సుగంధిక 569, భూపతిపూర్‌కు చెందిన బొడ్డుపల్లి రక్షిత 568, కొత్తపేటకు చెందిన గోనె మణికుమార్ 563, కస్తూర్బాకు చెందిన సాత్విక 558 సాధించి మండల టాపర్లుగా నిలిచారు.


సుగంధిక

ధర్మపురి: మండలంలో 99 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈవో సీతామహాలక్ష్మి తెలిపారు. 16 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మొత్తం 604 మంది పరీక్షలు రాయగా.. 597 మంది ఉత్తీర్ణులయ్యారు. 11 ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల టాపర్లుగా ఎర్ర అర్చన తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల 563, మందపెల్లి హర్షిత్ మగ్గిడి స్కూల్ 552, సాయినాథ్ నక్కలపేట 550 నిలిచారు.


ఎర్ర అర్చన


మందపెల్లి హర్షిత్


సాయినాథ్

క్లుప్తంగా

ఉద్యోగుల సేవలు మరువలేనివి


ఏఎస్సై రాంమూర్తిని సన్మానించిన ఎస్పీ

జగిత్యాలక్రైం: విధి నిర్వహణలో ఉద్యోగుల సేవలు మరువలేనివని ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు. స్వచ్ఛంద విరమణ పొందిన ఏఎస్సై రాంమూర్తిని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సన్మానించారు. అడిషనల్ ఎస్పీ భీంరావ్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ వేణు, ఆరెస్సై రమేశ్ పాల్గొన్నారు.

రేపటి నుంచి వేసవి శిక్షణ శిబిరాలు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, గోధూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మే 2 నుంచి వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభిస్తున్నట్లు ఎంఈవో బండారి మధు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులతోపాటు కేజీబీవీ పాఠశాలలో 6 నుంచి 9వతరగతి వరకు చదివే విద్యార్థులందరికీ యోగా, స్పోర్ట్స్, స్పోకెన్ ఇంగ్లిష్, వేదిక్ మ్యాథమెటిక్స్, బేసిక్ సైన్స్, సోషల్ సైన్స్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 7 నుంచి 10 గంటల వరకుంటాయని, విద్యార్థులను తల్లిదండ్రులు పంపించాలన్నారు.

15 వరకు..

సారంగాపూర్: బీర్‌పూర్ మండల కేంద్రంలో గురువారం నుంచి మే 15 వరకు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి సిరుప నాగభూషణం తెలిపారు. సమగ్ర శిక్ష విద్యాశాఖ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపును బీర్‌పూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండలంలోని 100 మంది పిల్లలకు వాలీబాల్, క్రికెట్, అథ్లెటిక్స్, ఇతర క్రీడల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ


శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు

రాయికల్: పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు స్థానిక వివేకవర్ధిని పాఠశాలలో బుధవారం శిక్షకుడు దొంతి సతీశ్ ఆధ్వర్యంలో పప్పెట్ తయారీపై రెండు రోజుల శిక్షణ నిర్వహించారు. చిన్న పిల్లలకు విద్యను మరింత ఆసక్తిగా బోధన చేసేందుకు పప్పెట్ల వినియోగం ఎంతో దోహదపడుతుందన్నారు.

కార్యదర్శులు సమయపాలన పాటించాలి


కార్యదర్శులతో సమావేశంలో ఎంపీడీవో, ఎంపీవో

సారంగాపూర్: పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా విధుల్లో సమయపాలన పాటించాలని ఎంపీడీవో చౌడారపు గంగాధర్ సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వేసవి ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున కార్యదర్శులు ఉదయం తొందరగా కార్యాలయాలకు చేరుకోవాలన్నారు. ఎంపీవో సలీం పాల్గొన్నారు.

సీఐటీయూ పోరాటంతోనే వేసవి సెలవులు

జగిత్యాలటౌన్: సీఐటీయూ పోరాటాల ఫలితంగానే అంగన్వాడీ సెంటర్లకు మే నెలంతా సెలవులు ప్రకటించారని జిల్లా కన్వీనర్ పుప్పాల శ్రీకాంత్ అన్నారు. బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఐసీడీఎస్ కార్యాలయంలో డైరెక్టర్ కాంతివెస్లీతో అంగన్వాడీ యూనియన్, సీఐటీయూ రాష్ట్ర నాయకత్వం జరిపిన చర్చలతో స్పందించిన అధికారులు అంగన్వాడీ కేంద్రాలకు మే నెలంతా సెలవులు ప్రకటించడం మంచి పరిణామన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

జగిత్యాలరూరల్: ఖాతాదారులకు మెరుగైన సేవలతోపాటు బీమా సౌకర్యం ఉందని జగిత్యాల తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వెల్మర్గన్ అన్నారు. కల్లెడ గ్రామానికి చెందిన గుజ్జుల నర్సయ్య గుండెపోటుతో మృతిచెందగా.. అతడి భార్య గుజ్జుల రజితకు ప్రమాద బీమా ద్వారా మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును అందజేశారు.

అటరానితనం నిర్మూలనకు కృషి చేయాలి


మద్దుట్లలో గ్రామస్తులతో సమావేశమైన అధికారులు

పెగడపల్లి: అంటరానితనం, అస్పృస్యత నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అధికారులు కోరారు. సుద్దపల్లిలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. పౌరుని హక్కులు, కుల వివక్షత, అంటరానితనం రూపుమాపడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎంపీవో మహేందర్, ఆర్ఐ జమున, హెచ్‌సీ శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ అంజయ్య, పంచాయతీ కార్యదర్శి నదీం, నాయకులు గంగాధర్, కరుణాకర్, దళిత సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.
మల్యాల: భారత దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందని, రాజ్యాంగం కల్పించిన హక్కులను అందరూ గౌరవించాలని, వివక్ష చూపితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల డిప్యూటీ తహసీల్దార్ ఎన్.నీతూ అన్నారు. మద్దుట్ల గ్రామంలోని అంబేడ్కర్ సంఘ భవనంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆర్ఐ తిరుపతి, వీఆర్ఏ అల్లూనూరి సంజీవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

విరాళం అందజేత




ఇబ్రహీంపట్నం: వేములకుర్తి గ్రామంలో అతి పురాతనమైన మహాదేవుడి శివాలయం పునఃప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా ధ్వజ స్తంభం ఏర్పాటుకు గ్రామానికి చెందిన గుడ్ల విజయ్‌కుమార్, అనుష దంపతులు రూ.76వేలు విరాళంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బర్మ మల్లయ్య, ఉపాధ్యక్షుడు కొటగిరి శ్రీనివాస్, కోశాధికారి గుడ్ల శ్రీనివాస్, అర్చకుడు మంత్రరాజం జానకిరామకృష్ణచార్యులు పాల్గొన్నారు.

భూమిపూజ


కొబ్బరికాయ కొడుతున్న విప్ ఆది శ్రీనివాస్

కథలాపూర్: తక్కళ్లపల్లి గ్రామంలో గంగామాత దేవాలయ నిర్మాణానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం భూమిపూజ చేశారు. దేవాలయ నిర్మాణానికి రూ.50వేలు విరాళంగా అందించారు. ఏఎంసీ డైరెక్టర్ అల్లకొండ విజయ్, నాయకులు కల్లెడ గంగాధర్, అల్లకొండ లింగంగౌడ్, కల్లెడ శంకర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

బసవేశ్వరస్వామి జయంతి


రాయికల్‌లో నివాళి అర్పిస్తున్న సభ్యులు

రాయికల్: పట్టణంలో మహాత్మా బసవేశ్వర జయంతిని బుధవారం వీరశైవ సమాజం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బసవేశ్వర విగ్రహం వద్ద నివాళి అర్పించారు. తహసీల్దార్ ఖయ్యూం, సంఘ అధ్యక్షుడు రాము, ప్రధాన కార్యదర్శి నరేశ్, సభ్యులు బసవరాజు మధు, నాగనాతి విఠల్, మధు, రాజేశ్, ప్రకాశ్, రచన, గణేశ్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

వైభవం.. కల్యాణం



మెట్‌పల్లిరూరల్: జగ్గాసాగర్ గ్రామంలోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవం జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించారు. సత్తక్కపల్లిలో శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు, బ్లాక్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, భక్తులు దర్శించారు.

విగ్రహ ప్రతిష్ఠ

ధర్మపురి: రాజారం గ్రామంలో నల్ల పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం రెండో రోజు పోచమ్మ తల్లి నూతన విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులున్నారు.

నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ



రాయికల్: ఆలూరు గ్రామంలో నల్ల పోచమ్మ తల్లి, పోతురాజు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం బుధవారం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయంలో గణపతి పూజ, పుణ్యాహవచనం, వాస్తుపూజ వంటి కార్యక్రమాలు జరిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. విగ్రహ దాత సోమిరెడ్డి సురేందర్‌రెడ్డి–సుజాత దంపతులతో పాటు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

మార్కండేయస్వామి జాతర


హాజరైన పులి శిరీష, పద్మశాలీ సంఘం సభ్యులు

కథలాపూర్: భూషణరావుపేట గ్రామంలో బుధవారం శ్రీమార్కండేయస్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పద్మశాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వామివారి శోభాయాత్ర, కల్యాణం జరిపించారు. భక్తులకు అన్నదానం చేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ పులి శిరీష, పద్మశాలీ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాయికల్: రాయికల్‌లో నూతనంగా ప్రారంభమైన ఓపెన్ జిమ్‌లో కొద్ది రోజులకే వ్యాయామం చేసే పరికరాలు పని చేయడం లేదు. దీంతో ఇక్కడికి వచ్చేవారు పని చేయడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి బాగు చేయాలని వాకర్లు, వ్యాయామం చేసేవారు కోరుతున్నారు.



సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
మనోహర్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్, సెల్ నం.: 8919777985

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

మెరుగైన వసతులు కల్పించాలి

మెట్‌పల్లి: వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు మరింత మెరుగైన వసతులు కల్పించాలని చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. మార్కెట్ కార్యాలయంలో బుధవారం పాలకవర్గ సమావేశం జరిగింది. యార్డులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. వీటికి సంబంధించిన ప్రతిపాదనలను రూపొందించాలని సిబ్బందికి సూచించారు. వైస్ చైర్మన్ తిప్పిరెడ్డి అంజిరెడ్డి, కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తదితరులున్నారు.